అష్టలక్ష్మి ఆలయంలో జమ్మి మొక్క నాటిన గర్రెపల్లి

మన తెలంగాణ/హైదరాబాద్ : తన పుట్టినరోజు సందర్భాన్ని పురస్కరించుకుని గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఆధ్వర్యంలో మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం అష్ట లక్ష్మి అమ్మవారి దేవాలయ పరిధిలో బీఆర్ఎస్ నాయకులు, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కోఆర్డినేటర్ గర్రెపల్లి సతీష్ జమ్మి చెట్టును నాటారు. గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కో-ఆర్డినేటర్ గర్రెపల్లి సతీష్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణతో పాటు, హిందూ సంస్కృతి సంప్రదాయాలలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న జమ్మి చెట్టును ప్రతి గుడి ఆవరణలో నాటాలని కోరారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ అమ్మవారి ఆశీస్సులతో పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎప్పుడు అండగా ఉండే విధంగా శక్తిని ఇవ్వాలని ఆ అమ్మవారిని కోరడం జరిగింది. అదే విధంగా ప్రకృతి ప్రేమికులు మాజీ ఎంపి జోగినపల్లి సంతోష్ కుమార్‌కు అష్టలక్ష్మి అమ్మవారి వారి ఆశీస్సులతో ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చెయ్యాలని కోరడం జరిగింది. కార్యక్రమం లో ప్రధాన అర్చకులు రాఘవాచార్యులు, ఆలయ సిబ్బంది పూర్ణ చందర్, బీఆర్ఎస్‌వి రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్ రాజు, రాహుల్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

భార్యను సుత్తితో కొట్టి కడతేర్చిన భర్త

మన తెలంగాణ/నార్సింగి: కట్టుకున్న భర్త కసాయిగా మారి సుత్తెతో కొట్టి కడతేర్చిన సంఘటన గండిపేట మండలంలోని నార్సింగి పోలీసుస్టేషన్ పరిధిలోని హైదర్ష కోట్‌లో చోటుచేసుకున్నది. నార్సింగి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్రకు చెందిన శ్రీనివాస్ సాగర్, క్రిష్ణవేణిలకు 12 సంవత్సరాల క్రితం వివాహమైంది. అనంతరం అక్కడి నుండి గండిపేట మండలం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్ష కోట్ల మాధవీనగర్ లో నివాసం ఉంటున్నారు. వీరికి కొడుకు ఉదయ్, కూ తురు వైష్ణవి సంతానం. ఈ నేపథ్యంలో భర్త శ్రీనివాస్ క్రిష్ణవేణిల మధ్య కుటుంబ కలహాలతో తరచు గొడవపడుతూ ఉండేవారని, ఈ క్రమంలో భార్యపై సహనం కోల్పోయిన భర్త శ్రీనివాస్ మంగళవారం తెల్లవారు జామున సుమారు 3.40 గంటలకు నిద్రిస్తున్న భార్య క్రిష్ణవేణి తలపై సుత్తెతో బలంగా కొట్టడంతో రక్తపు మడుగులో అక్కడికక్కడే మృతి చెందింది. నిందితుడు శ్రీనివాస్ నార్సింగి పోలీసుస్టేషన్‌లో లొంగిపోవటంతో అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించామన్నారు.

వేడుకగా జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రదానం

మిథున్ చక్రవర్తికి దాదా సాహెబ్ ఫాల్కే పురస్కారం

న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో మంగళవారం జరిగిన ఓ కార్యక్రమంలో నటుడు మిథున్ చక్రవర్తికి దాదా సాహెబ్ ఫాల్కే పురస్కారాన్ని, ఎఆర్ రెహమాన్‌కు ఉత్తమ సంగీత దర్శకుడి అవార్డును బహూకరిస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

న్యూఢిల్లీ : 70 వ జాతీయ చలన చిత్ర అవార్డుల ప్రదానోత్సవం రాష్ట్రపతి భవన్‌లో మంగళవారం అట్టహాసంగా జరిగింది. విజేతలకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పురస్కారాలు అందజేశారు. 2022కి గాను కేంద్రం ఉత్తమ చిత్రాలు, నటులు,సాంకేతిక నిపుణులను ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. ఉత్తమ నటుడిగా రిషబ్‌శెట్టి (కాంతార), ఉత్తమ నటిగా నిత్యా మేనన్ (తిరుచిత్రంబ లం), మానసి పరేఖ్ (కచ్‌ఎక్స్‌ప్రెస్) అవార్డు అందుకున్నారు. 'కార్తికేయం 2' దర్శకుడు చందూ మొండేటి, నిర్మాత అభిషేక్ అగర్వాల్ రాష్ట్రపతి నుంచి అవార్డు అందుకున్నారు. ఉత్తమ చిత్రంగా ' అట్టమ్'(మలయాళం), తెలుగు నుంచి ఉత్తమ ప్రాంతీ య చిత్రంగా 'కార్తికేయ2'నిలిచిన సంగతి తెలిసిందే. మరోవైపు మిథున్ చక్రవర్తి ' దాదా సాహెబ్ ఫాల్కే ' పురస్కారం స్వీకరించారు.

ఈ అవార్డు వారికి అంకితం : నిత్యామేనన్

" దాదాపు 15 ఏళ్ల కష్టానికి తగ్గ ప్రతిఫలం ఇది. చాలా ఆనందంగా ఉంది. ప్రస్తుతానికి దీన్ని బాధ్యతగా చూడకుండా సెలబ్రేట్ చేసుకోవాల్సిన తరుణమిది. నా సహ నటులు, 'తిరుచిత్రం బలం ' బృందానికి ఈ అవార్డు అంకితం ఇస్తున్నా. మంచి దర్శకులు, రచయితలతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నా''అని నిత్యామేనన్ అన్నారు.

సినిమాకి బోర్డర్ లేదు : ఎఆర్ రెహమాన్

'పొన్నియన్ సెల్వన్ –1'కు గాను ఉత్తమ సంగీతం (నేపథ్యం) విభాగంలో ఎఆర్ రహమాన్ అవార్డు అందుకున్నారు. ఆయన మాట్లాడుతూ '' ప్రాంతం,భాష, ఇలా సినిమాకి ఎలాంటి పరిధుల్లేవు. ఇది నేను అందుకున్న ఏదో జాతీయ అవార్డు. దీనికి కారకులైన ఫిల్మ్ మేకర్స్ ముఖ్యంగా దర్శకుడు మణిరత్నానికి కృతజ్ఞతలు'' అన్నారు.

బెస్ట్ చైల్డ్ అవార్డు శ్రీపత్‌కు దక్కింది. తన పుట్టిన రోజునే బెస్ట్ చైల్డ్ అవార్డును రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్నాడు. ఎ ఉత్తమ హిందీ చిత్రం గుల్‌మొహర్‌కు ఉత్తమ స్క్రీన్‌ప్లే రచయితగా రాహుల్ వీ చిట్టెల అవార్డును అందుకున్నారు.

ఈ వేడుకలో గుల్‌మొహర్ చిత్రాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించగా, నటుడు మనోజ్ బాజ్‌పాయ్ అవార్డును స్వీకరించారు. కొవిడ్ 19 కారణంగా అవార్డులు ఆలస్యమైన విషయం తెలిసిందే.

మన తెలంగాణ / హైదరాబాద్ : హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ పై దాదాపు పదివేల మంది మహిళలతో ఈనెల 10న సద్దుల బతుకమ్మ ఉత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. సద్దుల బతుకమ్మ వేడుకల ఏర్పాట్ల పై మంగళవారం సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల కార్యదర్శులు, పోలీస్ అధికారులు హాజరైన ఈ సమావేశంలో సి.ఎస్ మాట్లాడుతూ 10న సాయంత్రం 4 గంటలకు సచివాలయం ఎదురుగా గల అమర వీరుల స్మారక కేంద్రం నుండి వేలాది మంది మహిళలు బతుకమ్మలతో ఊరేగింపుగా ట్యాంక్ బండ్ పైకి చేరుకుంటారని, వీరితోపాటు వందలాది మంది కళాకారులు తమ కళారూపాలతో ర్యాలీగా వస్తారని వివరించారు. ఈ సందర్భంగా బుద్ధ విగ్రహం, సంజీవయ్య పార్క్ నుండి ప్రత్యేకంగా ఫైర్ వర్క్స్, లేజర్ షో ల ప్రదర్శన ఉంటుందని పేర్కొన్నారు. ట్యాంక్ బండ్ చిల్డ్రన్స్ పార్క్ లోఉన్న బతుకమ్మ ఘాట్ తోపాటు నెక్లెస్ రోడ్డులో బతుకమ్మల నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాటు చేయాలని హెచ్ఎండీఏ, జీహెచ్ ఎంసీ అధికారులను కోరారు. సాయంత్రం 5 .30 నుండి 7 .30 గంటల మధ్య ట్యాంక్‌బండ్ పై బతుకమ్మ ఉత్సవాలు జరుగుతున్నందున ట్రాఫిక్ డైవర్షన్, బారికేడింగ్, కనీస సౌకర్యాల ఏర్పాట్లను చేపట్టాలని తెలిపారు. ప్రతీ శాఖ ఒక సీనియర్ అధికారిని ప్రత్యేకంగా నియమించి ఏర్పాట్లను పర్యవేక్షించాలని సీఎస్ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు వాణి ప్రసాద్, దాన కిషోర్, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జోంగ్తు,హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ సీ.వీ ఆనంద్, రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిచందన, ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, జీహెచ్ఎంసీ కమీషనర్ ఆమ్రపాలి కాటా తదితరులు పాల్గొన్నారు.

రేపు ట్యాంక్‌బండ్‌పై సద్దుల బతుకమ్మ వేడుకలు

సచివాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

తెలంగాణ సచివాలయంలో ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బతుకమ్మ ఉత్సవాలకు మంగళవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉద్యోగ సంఘాల నాయకులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ వేడుకలలో సీఎస్ తో పాటు ముఖ్య కార్యదర్శి వాణి ప్రసాద్ ఉద్యోగస్తులతో కలసి బతుకమ్మ ఆడారు.

ICICI Home Finance

కార్పొరేట్ ఆఫీస్ : ICICI HFC టవర్, ఖంధేరి - కుర్లా రోడ్, ఖంధేరి (తూర్పు), ముంబాయి-400059, మహారాష్ట్ర. బ్రాంచ్ ఆఫీస్ : 2వ అంతస్తు, ప్లాట్ నం. 141, విజిట్ కాంప్లెక్స్, గట్టయ్య సెంటర్, ఖమ్మం-507001

ప్రైవేట్ ఒప్పందం ద్వారా స్థిరాస్తుల అమ్మకపు ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6), రూల్ 9(1)తో చదవబడుతూ ప్రైవేట్ ట్రెటీరం ద్వారా స్థిరాస్తుల అమ్మకము కొరకు అమ్మకపు ప్రకటన

క్రింద తెలిపిన తనఖా పెట్టిన ఆస్తిని అమ్మకం కొరకు ICICI హోం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ICICI HFC) వారు పబ్లుమార్పు ఇ-వేలం నిర్వహించారని అయినప్పటికీ అప్పు తిరిగి ఇ-వేలంలో విఫలమైనందున కావున ఒక అప్పటి గల కొనుగోలుదారు రూ. 23,37,000 మొత్తములో వారు ఆస్తిని కొనుగోలుచేయు ఆసక్తితో ICICI HFC వారిని సంప్రదించినారు. కావున ఈ నోటీసు ద్వారా రుణగ్రహీత(లు), హామీదారు(లు), మరియు సాధారణ ప్రజలకుమరియు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు క్రింద తెలిపిన స్థిరాస్తిని తనఖా / తుదుపర్యంత వారిని ICICI హోం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారు స్వాధీనము చేసుకొని క్రింది తెలిపిన సంక్షిప్త ప్రైవేట్ ట్రెటీరం ద్వారా "**పక్కన ఏలా ఉంటే, వీలు ఏలా ఉంటే అని అలాంటి**" మరియు "**ఆక్కడ ఏవైతే ఉందో అది అలానే**" పై అమ్మడమను.

(క్ర. సం.	రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీతలు /హామీదారులు/ చట్టబద్ధ వారసుల పేరు. రుణ ఖాతా నం.	తెలిసినంతవరకు స్థిరాస్తి రుణములతో సెక్యూర్డ్ ఆస్తి(లు) ల వివరములు	రూపాయిలు					
			బకాయి మొత్తం	తిరిగి పొంద వలసిన ధరావత్తు సొమ్ము	ఆస్తి ధరిత్రీ కేది మరియు సమయం	రేసెం వేది & సమయం	రేసెం వేదికి ఒకరోజు ముందు	SARFAESI స్థితి
(A)	(B)	(C)	(D)	(E)	(F)	(H)	(I)	(J)
1	ఖాసిక్ శ్రీహరి (రుణగ్రహీత) ఖాసిక్ శ్రీలత (సహ-రుణగ్రహీత) LHKHA00001397860	ఖమ్మం జిల్లా, పైరా మున్సిపాలిటీ పరిధిలో ముంపోలు, రోహిణిపురం వార్డ్ నం. 7 ఇల్లు, దోర్ నం. 7-242 లోగం మరియు గుంపు యొక్క	రూ. 32,79,051.02/- 3 అక్టోబర్, 2024 నాటికి	రూ. 23,37,000/- రూ. 2,33,700/-	18 అక్టోబర్, 2024 ఉ॥ 11 గం. నుండి మ॥ 3 గం.ల వరకు	25 అక్టోబర్, 2024 మ॥ 2 గం.నుండి మ॥ 3 గం. వరకు	24 అక్టోబర్, 2024	భౌతికముగా స్వాధీనం

నరసు చేయబడు మా చేలం ఎజెన్సీ మానేజ్ సైట్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క పోర్టల్ (URL Link: https://assets.matexauctions.com) ద్వారా ఆన్‌లైన్ వేలం నిర్వహించబడును కావున విశ్వాసార్హ వివరము రుణగ్రహీత(లు)/హామీదారు(లు)/చట్టబద్ధ వారసులు RTGS / డిమాండ్ డ్రాఫ్ట్ (DD) రూపంలో (కాలం-ఇ కెవైసిమండ) ICICI హోం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, ఈ అధికారి పైన తెలిపిన బ్రాంచ్ కార్యాలయము పేరున 24 అక్టోబర్, 2024 లోగా రూ.4,00,000.00 లోగా రూపాయి చెల్లించవలెను. ఆపై ఆ డిమాండ్ డ్రాఫ్ట్ వివరము సిద్ధపరిచి ఈ వేలం ప్రకటన పై ఇచ్చిన ఈ మెయిల్ ఐడి నందు ఇవ్వవలెను. ఆపై ఆ డిమాండ్ డ్రాఫ్ట్ ను ICICI హోం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారి పేరున "**ICICI Home Finance Company Ltd." - Auction**" పేరుతో ఈ అధికారి పైన తెలిపిన బ్రాంచ్ కార్యాలయము దినమాన వద్ద చెల్లుబాటు అయ్యేటట్లుగా తీసి ఇవ్వవలెను.

సారాంశమునకు మాత్రమే ఈ తెలిసిన ఆస్తికి గల కొనుగోలుదారు ద్వారా అపర్ చేసిన మొత్తం కంటే ఎక్కువగా వారి చిట్టిన రూపాలు చేయవలసిందిగా కోరడమైనది. ఒకవేళ ICICI HFC ద్వారా పైన తెలిపిన ఆస్తి గల కొనుగోలుదారు ద్వారా అపర్ చేసిన మొత్తం కంటే ఎక్కువగా వారి చిట్టిన రూపాలు చేయవలసిందిగా కోరడమైనది. ఒకవేళ ICICI HFC ద్వారా పైన తెలిపిన ఆస్తి గల కొనుగోలుదారు ద్వారా అపర్ చేసిన మొత్తం ఎక్కువగా వారి చిట్టిన రూపాలు చేయవలసిందిగా ఆధికృత అధికారి పూర్తి హక్కులు కలవు. అమ్మకము యొక్క వివరణాత్మక నియమనిబంధన కొరకు https://www.icicihfc.com/ ను సందర్శించండి.

తేదీ: 09.10.2024, ప్రదేశం: ఖమ్మం, అధీకృత అధికారి, ICICI హోం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, CIN:U65922HM1999PLC120106

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్రధాన కార్యాలయం: లెవెల్-3, కోకో టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, (బాంద్రా ఈస్ట్), ముంబై 400 051. టెల: 022 4241 0400. 022 4060 3100. వెబ్‌సైట్ : http://www.shriramfinance.in/auction

బ్రాంచ్ ఆఫీస్ చిరునామా : ఎంజి రోడ్డు, బజాజ్ ఎలక్ట్రానిక్స్ పక్కన, గణేష్ టెంపుల్ ఎదురుగా, కొత్తగూడెం-507101. అధీకృత అధికారి చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, కోనల్ ఆఫీస్, హెచ్.నెం: 11-4-12/15, 2వ అంతస్తు, ఎస్‌బిఐ బిల్డింగ్, నైరా రోడ్, ఖమ్మం-507001

అమ్మకం గురించి తెలియజేసిన రుణగ్రహీత/లకు నోటీసు (30 రోజుల నోటీసు)
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎనఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ఎందలి రూల్ 6 (2)/8 (6)

దిగువ వారికి
రుణగ్రహీత/లు/హామీదారుల వివరాలు: 1) శ్రీధర్ ఎర్ర, తండ్రి శంకర్, వయసు: 48 సం.లు, వృత్తి: వపన్ మెస్సర్స్ షాప్, నివాసము: ఇం.నెం. 4-3-15/1, గాజులరాంబ ఎర్ర, కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.
2) నూరొన్నిటి భాస్కర్ రావు, తండ్రి వెంకయ్య, వయసు: 48 సం.లు, వృత్తి: వ్యాపారం, నివాసము: ఇం.నెం. 15-6-10/4, ఎన్‌ఈబీ నగర్, కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. సెల్ : 9989286963.

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు బకాయి మొత్తం వసూలు చేసుకొనుటకు శ్రీధర్ ఎర్ర (KTGDMTF1704280021 ఖాతాలో రుణగ్రహీత)కు చెందిన ఆస్తి అమ్మకం.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 లోని సెక్షన్ 13(2) క్రింద శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, కొత్తగూడెం, సెక్యూర్డ్ క్రెడిటార్, తేదీ: 31.10.2022న డిమాండ్ నోటీస్ జారీ చేసి, నిర్దిష్ట గడువులోగా బకాయిలను తిరిగి చెల్లించమని కోరినప్పటికీ, రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) ఆ మొత్తమును చెల్లించలేదు. కావున ఆస్తిపై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి తేదీ. 14.11.2023న ఆస్తిని భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు. సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా మీరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు బకాయి చెల్లించలేదు. కావున ఆస్తిపై విధానం ద్వారా ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 30 రోజుల తర్వాత జమారంగ ఇ-వేలం నిర్వహించుట ద్వారా క్రింద తెలిపిన ఆస్తిని అమ్మకము తప్పనిసరి అయినది. సర్వేస్ ప్రొవైడర్ వివరములు మరియు ఆస్తి యొక్క రిజర్వు ధరతోపాటు ఇ-వేలం తేదీ మరియు సమయములను, ఇ-వేలం నిర్వహించుట గురించి మీకు విడిగా తెలియజేయబడును.

కావున ఒకవేళ అమ్మకం నోటీసు ప్రచురణ తేదీ కంటే ముందుగా **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు** చెందిన బకాయి మొత్తము, తదుపరి వడ్డీ, ధరలు, చార్జీలు మరియు బ్యాంక్ ద్వారా ఖర్చు చేయబడిన వ్యయములతో మీరు చెల్లించినచో, ఆస్తి అమ్మకం కొరకు ఎటువంటి తదుపరి చర్యలను చేపట్టరు మరియు సరళ చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద నిర్దిష్ట గడువులోగా మీ ఆస్తిని విడిపించుకొనుటకు గల అర్హతను పొందగలరు.

ఆస్తి షెడ్యూలు : ఆస్తి ఫ్లోర్ రేఖ : డాక్యుమెంట్ నం.1996/2017తో శ్రీ ధర ఎర్ర : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం టౌన్ మరియు మండలం, జిలార్ బస్టీ పరిధిలో 411.07 చ.గ.ల విస్తీర్ణం ఇం.నెం.4-3-15 గల ఇంటి స్థలంతో పాటు ఆరేసిని రూఫ్ షెడ్. **సరిహద్దులు: తూర్పు:** రామలు ఇల్లు, **పడమర:** కొండయ్య ఇల్లు, **ఉత్తరం:** కిష్టయ్య ఇల్లు, **దక్షిణం:** ప్రస్తుత మున్సిపల్ రోడ్డు.

గమనిక: ఎస్‌సిఎల్‌టి చెన్నై వారి ఉత్తర్వు ప్రకారం **శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌తో** విలీనమైనది. ఆ తర్వాత పేరు మార్పుకు అనుగుణంగా ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ తేదీ.30.11.2022కు ప్రకారం తేదీ.30.11.2022 నుండి వర్తింపుతో **శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్** పేరు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా** మార్పుచేసినది.

తేదీ: 07.10.2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశము: ఖమ్మం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్రధాన కార్యాలయం: లెవెల్-3, కోకో టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, (బాంద్రా ఈస్ట్), ముంబై 400 051. టెల: 022 4241 0400. 022 4060 3100. వెబ్‌సైట్ : http://www.shriramfinance.in.in/auction

బ్రాంచ్ ఆఫీస్ చిరునామా : ఎంజి రోడ్డు, బజాజ్ ఎలక్ట్రానిక్స్ పక్కన, గణేష్ టెంపుల్ ఎదురుగా, కొత్తగూడెం-507101. అధీకృత అధికారి చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, కోనల్ ఆఫీస్, హెచ్.నెం: 11-4-12/15, 2వ అంతస్తు, ఎస్‌బిఐ బిల్డింగ్, నైరా రోడ్, ఖమ్మం-507001

అమ్మకం గురించి తెలియజేసిన రుణగ్రహీత/లకు నోటీసు (30 రోజుల నోటీసు)
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎనఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ఎందలి రూల్ 6 (2)/8 (6)

దిగువ వారికి
రుణగ్రహీత/లు/హామీదారుల వివరాలు: 1) సత్యవతి పొల్లు, భర్త పొల్లు వెంకటేశ్వర్లు, వయసు: 68, వృత్తి: జ్యువెలరీ షాప్, నివాసము: ఇం.నెం.23-2-30, శ్రీనివాస్ నగర్ కాలనీ, వెంకటేశ్వర టెంపుల్ దగ్గర, పాల్వంచ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా-507115. సెల్: 8328099712.
2) పొల్లు సురేష్, తండ్రి వెంకటేశ్వర్లు, వయసు: 38, వృత్తి: జ్యువెలరీ షాప్, నివాసము: ఇం.నెం.23-2-30, శ్రీనివాస్ నగర్ కాలనీ, వెంకటేశ్వర టెంపుల్ దగ్గర, పాల్వంచ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా-507115. సెల్: 9989825352.
3) పల్లపు లక్ష్మి, భర్త కిషోర్, వయస్సు: 37, నివాసము: ఇం.నెం.23-2-30, శ్రీనివాస్ నగర్ కాలనీ, వెంకటేశ్వర టెంపుల్ దగ్గర, పాల్వంచ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా-507115. సెల్: 9182363896.
4) కొండవ పాపిబాబు, తండ్రి మల్లేశ్వర రావు, వయసు: 35, వృత్తి: స్ప్రింక్ల్ వ్యాపారం, ఐది సెయర్, నివాసం: ఇం..నెం.13-1-180, రాంనగర్, పాల్వంచ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. సెల్: 9849196568.

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు బకాయి మొత్తం వసూలు చేసుకొనుటకు పల్లపు లక్ష్మి (KTGDMTF1903260008 ఖాతాలో రుణగ్రహీత/హామీదారు)కు చెందిన ఆస్తి అమ్మకం.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 లోని సెక్షన్ 13(2) క్రింద శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, కొత్తగూడెం, సెక్యూర్డ్ క్రెడిటార్, తేదీ: 10.05.2022**తో** డిమాండ్ నోటీస్ జారీ చేసి, నిర్దిష్ట గడువులోగా బకాయిలను తిరిగి చెల్లించమని కోరడమైనది, కానీ నిర్దిష్ట సమయంలోగా సరసు నోటీసులో తెలిపిన మొత్తమును చెల్లించలేదో మీరు విఫలమైనందున అధీకృత అధికారి సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు. సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా మీరు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు** బకాయి చెల్లించలేదు. కావున ఆన్‌లైన్ విధానం ద్వారా ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 30 రోజుల తర్వాత జమారంగ ఇ-వేలం నిర్వహించుట ద్వారా క్రింద తెలిపిన ఆస్తిని అమ్మకము తప్పనిసరి అయినది. సర్వీస్ ప్రొవైడర్ వివరములు మరియు ఆస్తి యొక్క రిజర్వు ధరతోపాటు ఇ-వేలం తేదీ మరియు సమయములను, ఇ-వేలం నిర్వహించుట గురించి మీకు విడిగా తెలియజేయబడును.

కావున ఒకవేళ అమ్మకం నోటీసు ప్రచురణ తేదీ కంటే ముందుగా **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు** చెందిన బకాయి మొత్తము, తదుపరి వడ్డీ, ధరలు, చార్జీలు మరియు బ్యాంక్ ద్వారా ఖర్చు చేయబడిన వ్యయములతో మీరు చెల్లించినచో, ఆస్తి అమ్మకం కొరకు ఎటువంటి తదుపరి చర్యలను చేపట్టరు మరియు సరళ చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద నిర్దిష్ట గడువులోగా మీ ఆస్తిని విడిపించుకొనుటకు గల అర్హతను పొందగలరు.

ఆస్తి షెడ్యూలు : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యొక్క పాల్వంచ టౌన్ మరియు మండలం, శ్రీనివాస్ నగర్ వద్దగల 224.00 చ.గ.ల విస్తీర్ణం గల ఇంటి స్థలంతో పాటు 650 చ.అ.ల ప్లింత్ ఏరియాతో ఇం.నెం.23-2-30 గల ఆరేసిని భవనం. **సరిహద్దులు: తూర్పు:** జీడిమెట్ల నరసింహా రావు ఇల్లు, **పడమర:** రామిశెట్టి సాంబశివరావు ఇంటి స్థలం, **ఉత్తరం:** మంతెన శ్రీనివాస్ ఇల్లు, **దక్షిణం:** మున్సిపల్ రోడ్డు.

గమనిక: ఎస్‌సిఎల్‌టి చెన్నై వారి ఉత్తర్వు ప్రకారం **శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌తో** విలీనమైనది. ఆ తర్వాత పేరు మార్పుకు అనుగుణంగా ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ తేదీ.30.11.2022కు ప్రకారం తేదీ.30.11.2022 నుండి వర్తింపుతో **శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్** పేరు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా** మార్పుచేసినది.

తేదీ: 07.10.2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశము: ఖమ్మం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

గల్ఫ్ మృతుల ఎక్స్‌గ్రేషియా చెల్లింపునకు రూ.10.60 కోట్లు

జీఓ ప్రతులను విడుదల చేసిన మంత్రి పొన్నం

నందన్ రావు, జిడిఐ ఎన్ఆర్ఐ ప్రోటోకాల్ విభాగం జాయింట్ సెక్రెటరీ డా. ఎస్. హరీష్, ఎన్ఆర్ఐ అధికారులు బిబిఆర్ కార్తీక్, ఇ. చిట్టిబాబు, రూప లను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు ప్రభుత్వ వివ్, ఎంఎల్ఎ ఆది శ్రీనివాస్‌ను కలిసి అభినందనలు తెలిపారు.

మన తెలంగాణ / హైదరాబాద్ : గల్ఫ్ మృతులకు రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లింపు మార్గదర్శకాల జీఓ ప్రతులను బిని సంక్రమ, రూరాల శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం సచివాలయంలో టిపిసిసి ఎన్ఆర్ఐ సెల్ నేతలు డా. బిఎం వినోద్ కుమార్, మంద భీంరెడ్డి, చెన్నమనేని శ్రీనివాస్ రావ్ ల